# సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మొబైల్ బ్యాంకింగ్ లావాదేవీలలో జాగ్రత్త వహించండి
- డీజియం ఘన్ శ్యామ్ సోలంకి
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**కొత్తగూడెం, నవంబర్26(కెరటం ప్రతినిధి)** సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ బ్యాంకింగ్ లావాదేవీలలో జాగ్రత్త వహించాలని డీజియం ఘన్ శ్యామ్ సోలంకి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పోస్టాఫీసు పి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమములో ముఖ్య అతిథిగా డీ.జియం ఘన్ శ్యామ్ సోలంకి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు సైబర్ క్రైమ్ నేరాల రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఈ రోజుల్లో ప్రజలు సైబర్ నేరగాళ్లు ఈ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారు కస్టమ్స్ వద్ద పార్శిల్ చిక్కుంది,మి పేరు మీద క్రెడిట్ కార్డు జారీ చేయబడింది. పొరపాటున డబ్బు బదిలీ చేయబడింది. కేవైసి గడువు ముగిసింది, కుటుంబ సభ్యున్ని అరెస్ట్ చేశారు, డిజిటల్ అరెస్టు చేయడం, స్టాక్స్ ట్రేడింగ్ చేయడం ద్వారా ధనవంతులు అవ్వండి, సులభమైన పనులు నుండి పెద్ద మొత్తంలో సంపాదించండి అని పలు పలు విధాలుగా మీకు ఫోన్ చెసి మి దగ్గర డబ్బులు కజేస్తున్నారు కావున స్టేట్ బ్యాంక్ కస్టమర్స్ జాగ్రత్తగా ఉండండి, మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏదైనా చర్య తీసుకునే ముందు వివరాలు పరిశీలించండి, అనుమానాస్పద లింకుల్ని క్లిక్ చేయకండి, తెలియని షేరింగ్ యాప్సనీ డౌన్ లోడ్ చేయకండి, ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడితే తక్షణం 1930 లేదా సైబర్ క్రైమ్‌కి తక్షణం ఫిర్యాదు చేస్తే మీ డబ్బు 100శాతం రికవరి అయ్యే అవకాశం ఉంది. బ్యాంక్‌కి సంబంధించి వివరాలకు 18001234 నంబర్‌కి ఫోన్ చేయండి, బ్యాంక్‌కి వెళ్లి లేదా విడియో కైవైసి ద్వారా కేవైసినీ అప్డేట్ చేయండి, మి సిఫ్ అకౌంట్ నంబర్, కార్డు నంబర్, సివివి, ఓటిపి ఎవరికి చెప్పకండి, బెదిరింపులకు మోసపోవద్దు, అత్యాశకు పోయి నష్టాలు తెచ్చుకోవద్దు, అధిక మొత్తంలో అదాయన్నిచ్చే స్కముల విషయంలో జాగ్రత్తలు వహించండినీ డి.జియం ఘన్ శ్యామ్ సోలంకి తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్.యం సత్యనారాయణ, సీయం అబ్దుల్ యజాజ్ ఖాన్, బ్యాంక్ మేనేజర్లు సింధు భావన, రవి కుమార్, పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, బ్యాంక్ సిబ్బంది, రిటర్డ్ కాస్టమర్ల పాల్గొన్నారు.

